epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 80 | మంగళవారం | 30.07.2024



## రెండో విడతకు అంతా రెడీ

- అసెంబ్లీ నుంచి ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఆగస్టు నెలాఖరు లక్ష్యం పూర్తి చేసేందుకు కసరత్తు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో రెండో విడత రుణమాఫీ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. అసెంబ్లీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల హాజరు కానున్నారు. రెండో విడతలో లక్షన్నర వరకు రైతుల రుణాలు మాఫీ చేయనున్నారు. ఈ నగదును రైతుల రుణ ఖాతాల్లో జమచేస్తారు. జులై 19న తొలి విడత రుణమాఫీ చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో కొన్ని ఆధార్ నంబర్లు తప్పుగా ఉండటం, ఇతర సాంకేతిక కారణాల వల్ల కొందరికి పంపిణీ చేయడంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండో విడత రుణమాఫీకి సంబంధించిన నిధులను సిద్ధం చేసిన ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమచేయనుంది. మొత్తం రుణమాఫీ ప్రక్రియను ఆగస్టు 15 లేదా ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఆర్టీసీ బస్సులు అద్దెకు..



2 లో



## పుకార్లను నమ్మొద్దు

- నేను బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పష్టీకరణ

2 లో



## బచ్చన్నపేట కస్తూర్బాలో పందుల సంచారం

3

- పట్టించుకోని విద్యాశాఖ



## కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మహేందర్

2

- అపాయింట్‌మెంట్ లెటర్ అందజేత



## జనగామ పై ఓవర్ బ్రిడ్జిని కాపాడండి

4

- అమ్మ ఫౌండేషన్ సభ్యుల వినతి



# పుకార్లను నమ్మొద్దు

- నేను బీఆర్ఎస్‌ను వీడను
- కార్యకర్తలకు అండగా ఉంటా
- మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పష్టీకరణ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** సోషల్ మీడియాలో తనపై వస్తున్న పార్టీ మార్పుపై పుకార్లను కార్యకర్తలెవరూ నమ్మొద్దని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని.. కష్టపడే ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటూ గెలిపించుకునే బాధ్యత తనది అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎర్రబెల్లి మాట్లాడారు. సాధ్యం కానీ హామీలతో గారడి చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 6 గ్యారంటీలతో ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుందని అన్నారు. ఈ మోసపూరిత హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రతి గ్రామం నుండి ఒక బలమైన కార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కలసికట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే గ్రామ గ్రామాన రివ్యూ మీటింగ్ లు పెట్టి కష్టపడే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఇస్తూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుందామన్నారు. సోషల్ మీడియాలో అందరు యాక్టివ్ గా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉండాలని దిశా నిర్దేశం చేశారు.

# అద్దె ప్రాతిపాదికన ఆర్టీసీ బస్సులు



**హనుమకొండ, మన చౌరాస్తా :** వివాహాది శుభకార్యాలు, విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన ఆర్టీసీ బస్సులను ఇవ్వనున్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ దూరానికి పికప్, డ్రాప్ విధానంలో కూడా తక్కువ ఖర్చుతో బస్సులను కిరాయికి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. వివాహాది శుభకార్యాలకు బస్సులు కావాలనుకునే వారు 9959226049, 7382852344 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని డిపో మేనేజర్ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికలకు సిద్ధం కండి



**చేర్యాల, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని జనగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి కర్క సంతోష్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. జరగబోయే యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ముఖ్య కార్యకర్తలు ఉద్దేశించి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికల్లో పాల్గొనే విధంగా సమాచారం ఇవ్వాలని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందే విధంగా కార్యకర్తలకు పనిచేయాలని ఆయన కోరారు.

## నేడు పంచాయతీ ఉద్యోగుల చలో హైదరాబాద్

బచ్చన్నపేట, మన చౌరాస్తా : గ్రామ పంచాయతీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ నేడు తలపెట్టిన చలో హైదరాబాద్‌కు ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, మండల నేతలు ప్రభాకర్, బాబుగౌడ్, లలిత, రాజు, నాగయ్య, శ్రీనివాస్, అన్వర్, చంద్రశేఖర్, సురేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం వారు బచ్చన్నపేటలో మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. జీవో 51 ని రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు, కారోబార్, బిల కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పీఆర్సీ పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకురావాలని, ప్రభుత్వమే సిబ్బందికి వేతనాలను ప్రత్యేక బడ్జెట్ ద్వార అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు మండలం నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలి రావాలని కోరారు.



## కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మహేందర్


**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గణిపాక మహేందర్‌ను నియమిస్తూ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరగిరి ప్రీతం సోమవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేస్తానన్నారు. తనకి అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు, దళిత, యువజన, మహిళ, విద్యార్థి సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి



**చేర్యాల, మన చౌరాస్తా :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల నాయకుడు ఎండి. జాహురోద్దీన్ ప్రభుత్వన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యమకారులకు 250 చదరపు గజాలు, ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు వచ్చే డిసెంబర్ 9 నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తారనే ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని జాహురోద్దీన్ కోరారు.

## బీఆర్ఎస్ నేత రావెల రవికి మాతృ వియోగం



**జనగామ, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దిశా కమిటీ మాజీ సభ్యుడు, పార్టీ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి రావెల రవి తల్లి పద్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతిపై స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రావెల రవిని ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. పద్మ మృతదేహానికి జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జములింగయ్య, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

Local News



# కస్తూర్బా పాఠశాలలో అపరిశుభ్రం

- ప్రహరీ చుట్టూ డ్రైనేజీ నీరు
- హాస్టల్ ఆవరణలో పందుల సంచారం
- దోమలతో అనారోగ్యం బారిన పడుతున్న విద్యార్థినులు
- పట్టించుకోని టీచర్లు, విద్యాశాఖ అధికారులు



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** వర్షాలు కురుస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమల ఉధృతి పెరిగి జనం రోగాల బారిన పడుతారని అధికారులు ఓ వైపు హెచ్చరిస్తున్నారు. కానీ బచ్చన్నపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయలో అపరిశుభ్రత చోటు చేసుకున్నా.. సదరు టీచర్లు, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. హాస్టల్‌లో పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు పెరిగి దోమల ఉధృతికి కారణమవుతోంది. పాఠశాలలోకి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. విద్యాలయంలో ఆరో తరగతి నుంచి టర్మీడియట్ వరకు పెద్ద సంఖ్యలో బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వారికి దోమలు కుట్టి అనారోగ్యం పాలైతే ఎట్లా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బచ్చన్నపేట మండల కేంద్రం ఇందిరానగర్ నుంచి పాల్ నగర్ లోని కస్తూర్బా రశాల ప్రహరీ గోడ ఉంది. అయితే గోపాల్ నగర్ లో నివాసముంటున్న అనేక కుటుంబాల ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగునీరు అంతా పాఠశాల ప్రహరీ వద్దకు వచ్చి చేరుతోంది. దీంతో కేబీజీవీ చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు, పందులకు నెలవుగా మారింది. ఇప్పటికైనా జిల్లా, మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## బొల్లం దాసుకు ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా :** పట్టణంలోని ఏసీ రెడ్డి నగర్ సీపీఎం నాయకుడు బొల్లం దాసు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ లీడర్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాసు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించాడన్నారు. పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాడన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, ఎర్ర డానియల్,,కల్లెపు కుమార్,,దేవరకొండ శేఖర్, బిచ్చాల కొమురయ్య,,జోగు ప్రణయ్ పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో చోరీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని వీఎస్ఆర్ నగర్ ( కట్కూరు ) గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు అమ్మవారి నగలు, నగదు దొంగిలించినట్లు ఆలయ పూజారి మధు తెలిపారు. రోజువారీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం దుర్గామాత గుడికి వెళ్లి చూడగా డోర్ తాళాలు పగలగొట్టిన విషయం గ్రహించి గ్రామస్తులకు బచ్చన్నపేట ఎస్సై సతీష్ కు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





### నిధుల కోసం వినతి

పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. అ మేరకు సోమవారం ఆమె సీఎంతో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించిట్టు ఎమ్మెల్యే తెలిపారు. **– పాలకుర్తి, జ్వాల**



## ఏసిరెడ్డి సేవలు మరువలేనివి

**మద్దూర్, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏసిరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. ఏసిరెడ్డి నర్సింహారెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసిరెడ్డి నర్సింహారెడ్డి, జీవితం ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. చిన్నతనం నుండి విప్లవ భావాలకు ఆకర్షితుడై ఆంధ్ర మహాసభలో చేరి ఆలేరులో జరిగిన ఆంధ్ర మహాసభ పై పోలీసులు జరిపిన కాల్పుల్లో తన తొడ భాగం నుంచి తూటా బయటికి వెళ్లిన జనకలేదన్నారు. అప్పటి నుండి సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల కోసం తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి షఫీ, నాయకులు పిడిశెట్టి సాయిలు, చిలక యాదగిరి, బాబు, సూర కనకరాజు, యాదగిరి, యాదయ్య, మురళి, ఎండి సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కేసులు ఎత్తివేయాలి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర బెడ్జెట్ లో విద్యారంగానికి 7.3 శాతం నిధులు కేటాయించారని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ క్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రోడ్డు పై బైఠాయించి ధర్నా చేస్తూ ప్రయాణికులకు అడ్డుకున్నారని ఎస్సై శ్వేతా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగే సందీప్ మరియు ధర్మ భిక్షంపై కక్ష పూరితంగా కాంగ్రెస్ నేతల ఒత్తడితో కేసులు పెట్టారని వెంటనే ఉన్నత అధికారులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మురళి కృష్ణ , సాగర్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసౌమ్య బద్ధంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులు కేసులు నమోదు చేసి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ కోసం నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులు కేసులు నమోదు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీ కి తొత్తుగా వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, ఉదయ్, ప్రశాంత్, ముఖేష్, సాగర్, చరణ్ తేజ్ అక్షయ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.



# ఫ్లై ఓవర్ బ్రిడ్జిని కాపాడండి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో నెహ్రూ పార్క్ నుంచి జిల్లా హాస్పిటల్ వరకు ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని కాపాడాలని జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు మున్సిపల్ అధికారులను కోరారు. బ్రిడ్జిపై చెట్లను వెంటనే తొలగించాలని, ఫుట్ పాత్ పైన ఉన్న పూల కుండీలను తొలగించి బాటసారిలకు ఇబ్బందికరంగా ఉండకుండా చూడాలని కోరారు. ఆదివారం అమ్మ ఫౌండేషన్ సభ్యులు బ్రిడ్జిని పరిశీలించి పలు సమస్యలను వెలుగులోకి తెచ్చారు. ఇప్పటికైనా మున్సిపల్, ఆర్అండ్బీ అధికారులు స్పందించి బ్రిడ్జిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, ప్రతినిధులు లకన్ సింగ్, కొల్లూరు చందు, చిక్కుడు నాగేష్, పవన్ పాల్గొన్నారు.








WANTED

విలేకరులు కావలెను




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

మన చౌరాస్తా
30.07.2024 మంగళవారం

# అదరగొట్టిన మిల్కీ బ్యూటీ

**మన చౌరాస్తా, సినిమా :** టాలీవుడ్ హీరోయిన్ తమన్నా ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో చాలా బిజీగా ఉంటుంది. తెలుగుతోపాటు అటు హిందీలోనూ వరుస ఆఫర్స్ అందుకుంటుంది. వెండితెరపైనే కాకుండా ఓటీటీలోనూ సత్తా చాటుతుంది. ఓ వైపు కథానాయికగా.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు వెబ్ సిరీస్ అంటూ తెగ హడావిడి చేస్తున్న తమన్నా.. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్ అదరగొట్టేసింది. ఇన్నాళ్లు తెలుగులో పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా అలరించిన తమన్నా.. కేజీఎఫ్, జైలర్ వంటి హిట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ అదరగొట్టింది. ఇప్పుడు బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ స్త్రీ 2లో మిల్కీబ్యూటీ గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చింది. తాజాగా స్త్రీ 2 నుంచి తమన్నా స్పెషల్ సాంగ్ రిలీజ్ చేయగా.. అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో తమన్నా డాన్స్ చూసి అడియన్స్ ఫిదా అవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్ రావ్, అపరశక్తి ఖురానా, అభిషేక్ బెనర్జీ, పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. 2018లో వచ్చిన సూపర్ హిట్ స్త్రీ సినిమాకు సీక్వెల్ గా ఈ మూవీని రూపొందించారు. స్త్రీ సినిమాలో బీటౌన్ బ్యూటీ నోరా ఫతేహి స్పెషల్ సాంగ్ చేయగా.. ఇప్పుడు ఆ సీక్వెల్‌లో తమన్నా భాటియాకు అవకాశం వచ్చింది. అమర్ కౌశిక్ 'స్త్రీ 2' చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి దినేష్ విజన్ నిర్మాతగా వ్యవహరించగా.. కొన్ని రోజులుగా ప్రమోషన్స్ భారీగా జరుగుతున్నాయి. ఆరేళ్ల క్రితం స్త్రీ సినిమా సూపర్ హిట్ కావడంతో స్త్రీ 2పై మరింత హైప్ పెరిగింది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ మూవీపై మరిన్ని అంచనాలు పెంచగా.. ఇప్పుడు విడుదలైన స్పెషల్ సాంగ్ ఆకట్టుకుంటుంది. యూట్యూబ్ లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ రాబట్టింది. గతంలో జైలర్ సినిమాలోని తమన్నా చేసిన కావాలయ్యా పాట కూడా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.

vishwatejam.com

# విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

vishwatejam.com

విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

vishwatejam.com

విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

మన చౌరాస్తా

The Complete News way

## ఆగస్టు 31లోగా

## సీఎంఆర్‌ను పూర్తి చేయాలి